క్లుప్తంగా

అభినందన


అనుమిత్రను సన్మానిస్తున్న నేతలు

షాద్‌నగర్: గ్రూప్–1 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన అనుమిత్రను బీజేపీ నేతలు అభినందించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో నివాసం ఉంటున్న ఆమె స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు హరిభూషణ్ పటేల్, మల్చాలం మురళీ, నర్సింలు, రాము, కాసోజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ సమాజం కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు

షాద్‌నగర్: వీరశైవ సమాజం పట్టణ నూతన మహిళా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షురాలిగా పట్వారి వినీత, గౌరవాధ్యక్షురాలిగా కాట వనజ, ప్రధాన కార్యదర్శిగా పత్తిగిరి మాధవి, సహాయ కార్యదర్శిగా శర్వాణి, సభ్యులుగా అగ్గనూరి విశాల, బొబ్బిలి సంధ్య, ఆకుల నిర్మల, రేటికల్ మీన, శైలజ, లావణ్య, ఆకుల సరిత, హరిత, సంధ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

షాద్‌నగర్: మండల పరిధిలోని వెలిజర్లలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయాల నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాంగారి నర్సింహ, రవీందర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరు: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య


కొందుర్గు: ఇటుక బట్టీ వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ అమృత జోసెఫ్


షాబాద్: హైతాబాద్‌లో పోలియో చుక్కలు వేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్

చుక్కల మందుకు చక్కటి స్పందన

- ఊరూరా పల్స్ పోలియో కార్యక్రమం
- పాల్గొన్న వైద్య సిబ్బంది, అధికారులు, నాయకులు


షాద్‌నగర్: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: పోలియో రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ బస్‌స్టాండ్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ విధిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, రెండు పోలియో చుక్కలు పిల్లల నిండు జీవితానికి రక్ష అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, బస్వం, కృష్ణారెడ్డి, కరుణాకర్, కొప్పునూరి ప్రవీణ్, నక్క బాల్‌రాజ్, యాదగిరి యాదవ్, మాధవులు, ఖదీర్, ముబారక్, జయప్రకాశ్, రవితేజ, బాలగంగాధర్ తిలక్, సీతారాం, అనిల్, రాజు నాయక్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

కొత్తూరు: పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, నాయకులు దేవేందర్‌యాదవ్, రాఘవేందర్, సీహెచ్‌ఓ నగేశ్, వైద్యురాలు దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో..

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏఎంసీ చైర్‌పర్సన్ గోవిందమ్మతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రేవతిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, డైరెక్టర్లు ప్రశాంత్, సర్తాజ్, మల్లేశ్, సంతోష్, శ్రీహరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి

షాబాద్: పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగేంద్రబాబు అన్నారు. ఆదివారం మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో పల్స్ పోలియో నిర్వహించామని, మొత్తం 5,647 మందికి గాను అందులో 5,354 మంది చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశామని ఆయన స్పష్టం చేశారు. మొత్తం 65 సెంటర్లలో 96 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డాక్టర్లు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.


మొయినాబాద్: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగేంద్రబాబు

నిండు జీవితానికి రెండు చుక్కలు

మొయినాబాద్: పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎల్ నాగేంద్రబాబు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మొయినాబాద్‌లో 96 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అన్నపూర్ణ, సీహెచ్‌ఓ వెంకట్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

చేవెళ్ల: ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. మున్సిపాలిటీలో కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి చిన్నారులు డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో వ్యాధి నిర్మూలనకు దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, డాక్టర్ పద్మావతి, ఏఎన్‌ఎం స్వర్ణలత, సూపర్‌వైజర్ అంజమ్మ, నాయకులు తదితరులు ఉన్నారు.


షాద్‌నగర్‌రూరల్: ఎలికట్టలో..


చేవెళ్ల: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య


నందిగామ: నందిగామలో..

పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె

షాద్‌నగర్‌రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు మండల పరిధిలోని కమ్మదనం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అఫోజ్‌జహాన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శీతాకాల శిబిరం ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలోని వీధులలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛతపై నినాదాలు రాయడంతో పాటు పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దీంతో రోగాలు ధరి చేరవన్నారు. చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తకుండీల్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యంపానం, ధూమపానం, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యురాలు అరుణఅంజయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్, అధ్యాపకులు కళాజ్యోతి, పరమేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎంతో కృషి చేస్తున్నారని ఆలూరు మాజీ సర్పంచ్ అనంతరాములు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు గోపులారం యాదమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదిరెడ్డి అన్నారు. మండలంలోని ఆలూరులో హెచ్‌ఎండీఏ నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు తీసుకొస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెస్కారి రాజు, తలారి రాజు, అశోక్, సునీల్‌కుమార్, సుదర్శన్, శంకరయ్య, నర్సింలు, ఆనందం, రుక్కయ్య, జంగయ్య, బాల్‌రాజ్, శ్రీనివాస్, ప్రశాంత్ వెంకటేశ్, బుచ్చయ్య, రాజు, మహేందర్ తదితరులు ఉన్నారు.


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న గ్రామ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


వెంకట్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు

బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: ఎన్నికల ముందు ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దారెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు దాదాపు 150 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేతిరెడ్డిపల్లి సమీపంలోని పావనీ రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాంలో కార్యక్రమానికి ఆయన పాల్గొని నాయకులు, కార్యకర్తలకు బీఆర్‌ఎస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామల్లో ఒక్క అభివృద్ధి పని చేయలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికలు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో సురేష్, భాస్కర్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, సుమన్, వినోద్, కిరణ్, మైపాల్, లోకేష్, చరణ్, హరి, వెంకట్, శ్రీకాంత్, బాలాజీ, ఇస్మాయిల్, శివ, భరత్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కూచిపూడి నృత్యంలో ప్రతిభ


మెమొంటో, ప్రశంసాపత్రాలు అందుకున్న చిన్నారి అక్షయ

షాద్‌నగర్‌రూరల్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని మహతి ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో పట్టణానికి చెందిన ప్రభోదయ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ గురువు రంజు ప్రవీణ దగ్గర శిక్షణ తీసుకుంటున్న అక్షయ 'చేరి యశోదకు శిశువితడు' గానంపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా చిన్నారులు సిద్ధి వినాయక, పుష్పాంజలి, రామరామ, ముద్దుగారె యశోద పాటలపై హితిక, మోక్ష, ఉషశ్రీ , ధ్రువిక, నిఖిత చేసిన కూచిపూడి నృత్యాలు అభిమానులను అలరించాయి. చిన్నవయసు నుంచే నృత్యకళపై ఆసక్తిని కనబరుస్తూ రాణిస్తున్న చిన్నారులకు ప్రముఖ నాట్యగురువు సజని వల్లభనేని మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

- కల్వర్టు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారిన దారి
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


కొకుంట్ల సమీపంలో రోడ్డుపై కల్వర్టు కొట్టుకుపోయి బయటకు తేలిన పైపులు

చేవెళ్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని గ్రామాల రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడుతున్నారు. ఏళ్లుగా రోడ్లకు మరమ్మతులు లేకపోవడంతో గుంతలు ఏర్పడి, కంకర తేలడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

పట్టించుకునే వారు కరువు

మండలంలోని కొకుంట్ల నుంచి తంగడపల్లి రోడ్డుపై ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మధ్య వరకు కోసుకుపోయింది. కల్వర్టు కింద ఉన్న పైపులు మొత్తం బయటపడి ప్రమాదకరంగా మారింది. దీనిని పట్టించుకునే వారు లేక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్న ఈ రోడ్డుకు నిధులు కూడా మంజూరయ్యాయి కానీ పనులు జరగటం లేదు. ప్రస్తుతం ఈ కల్వర్టు వద్ద ఒకే వాహనం వెళ్లే పరిస్థితే ఉంది. ఇది కూడా వాహనాల రాకపోకలకు ఎప్పుడు కూలుతుందోనని భయపడిపోతున్నారు. ఈ కల్వర్టు వద్ద ఆదమరిచి వెళ్తే ప్రమాదం తప్పదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వారంరోజులు అవుతున్నా ఈ రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఎవరికి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు గ్రామ నాయకులు సమాచారం అందించిన కూడా ఇప్పటివరకు ఎవరూ స్పందించలేదని వాపోతున్నారు. నిత్యం ఈరోడ్డుపై కొకుంట్ల, అంతారం గ్రామస్తులు, రైతులతో పాటు వికారాబాద్, శంకర్‌పల్లి మండలాలకు వెళ్లే ప్రయాణికులు సైతం ప్రయాణం సాగిస్తుంటారు.

ప్రమాదకరంగా మారింది



వర్షాలకు కొకుంట్ల నుంచి తంగడపల్లి వెళ్లే రోడ్డుపై కల్వర్టు మొత్తం కొట్టుకుపోయి రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఈరోడ్డుపై ప్రయాణం చేసేందుకు ప్రజలు భయపడుతున్నారు. మిగిలిన రోడ్డు కూడా వర్షాలకు ఎప్పుడు పూర్తిగా కులుతుందో తెలియని పరిస్థితి. వెంటనే అధికారులు, నాయకులు స్పందించి రోడ్డును బాగు చేయాలి.

–ఇనాయిత్, మాజీ ఉపసర్పంచ్, కొకుంట్ల

మరమ్మతులు చేయిస్తాం

కొకుంట్ల రోడ్డుపై కల్వర్టు కొట్టుకుపోయిన విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే మరమ్మతులు చేయాలని కాంట్రాక్టర్‌కు చెప్పాం. ఈ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. పనులు కూడా త్వరలో జరుగుతాయి. ఈ కల్వర్టు పనులు మాత్రం వెంటనే చేయాలని ఆదేశించాం.

– అజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

రాకేశ్ కిషోర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

యాచారం: బీఆర్ గవాయిపై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిషోర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మూలి మహేశ్ ఆధ్వర్యంలో ఆదివారం యాచారంలోని అంబేడ్కర్ చౌరాస్తా వద్ద నిరసన చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే న్యాయం ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద లింగం, కొండల్, మస్కు మహేందర్, శంకర్, రమేశ్, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాటం

రిలే నిరాహార దీక్షల్లో బీసీ రిజర్వేషన్ల సాధన సమితి సభ్యుల

షాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేదాకా పోరాటాలు చేస్తామని బీసీ రిజర్వేషన్ల సతిమి సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిచరాహార దీక్షలు చేపట్టారు. సాయంత్రం మండల కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరు పాండు వారికి నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. పార్టీలకతీతంగా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జడల రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, తమ్మలి రవీందర్, రమేశ్‌యాదవ్, చేవెళ్ల స్వామి, గడ్డం చంద్రయ్య, రాపోల్ నర్సింలు, మద్దూరు పాండు, ఒగ్గు రాజు, రాము శ్రీశైలం, శేఖర్, సుదర్శన్, హరికృష్ణ, సత్యం, చందిప్ప జంగయ్య, గోపాల్, సత్యనారాయణ, మల్లయ్య, బీరయ్య, ఆంజనేయులు, హరికుమార్, విఠలయ్య, హనుమంతు తదితరులు ఉన్నారు.


నిరాహార దీక్షలో కూర్చున్న రిజర్వేషన్ల సాధన సమితి సభ్యులు